క్లుప్తంగా

విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శిగా రైనా



సీఎం జగన్‌తో రైనా

మామిడికుదురు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీగా పెదపట్నం గ్రామానికి చెందిన బళ్ల కీర్తిరైనాను నియమించారు. పార్టీ అధిష్ఠానం నుంచి తనకు నియామక పత్రం అందిందని రైనా గురువారం స్థానిక విలేకర్లకు తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టిబాబు సహకారంతో విద్యార్థి విభాగాన్ని మరింత బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని రైనా తెలిపారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి



షేక్ ఖాజాబాబు

కొత్తపేట: ముస్లిం మైనార్టీ వర్గాల తరఫున జిల్లాలో వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయడం ద్వారా పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని జిల్లా పార్టీ ముస్లిం మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు షేక్ ఖాజాబాబు అన్నారు. కొత్తపేటకు చెందిన జిల్లా ముస్లిం నాయకుడు ఖాజాబాబు మాట్లాడుతూ తనను జిల్లా ముస్లిం మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడిగా నియమించినట్టు తెలిపారు. ఆ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు పొన్నాడ సతీష్‌కుమార్ నియామక లేఖ పంపారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



రావులపాలెంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న యూటీఎఫ్ నాయకులు

కొత్తపేట/రావులపాలెం: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు వారు రావులపాలెంలో గురువారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ప్రతి నెలా ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులో జాప్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. పీఆర్సీ, ఏరియర్స్, పీఆర్సీకి ముందు డీఏ ఏరియర్స్, కొత్త డీఏలు, పీఎఫ్ లోన్లు ఫైనల్ పేమెంట్లు, సరెండర్ లీవ్స్ తదితర అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానని మ్మెల్యే జగ్గిరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, జిల్లా కార్యదర్శి యెలిశెట్టి మురళి పాల్గొన్నారు.

నిరుపేదకు ఆర్థిక సాయం

మలికిపురం: మండలంలోని గుడిమెళ్లంక చారిటబుల్ ట్రస్ట్ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. గురువారం ట్రస్ట్ సమావేశంలో చెల్లుబోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అనారోగ్యంలో బాధపడుతున్న అమలాపురానికి చెందిన భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీహరిరాజు ఆత్మీయ బృందం, కట్టా బ్రదర్స్, మరియు గల్ఫ్ కుటుంబం సమకూర్చిన రూ.46 వేలను అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ చెల్లుబోయిన సత్యనారాయణ, కట్టా పూర్ణ సత్యనారాయణ, కడలి బాబూరావు, కడలి కృష్ణార్జునుడు, పెచ్చెట్టి ఏలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'పెద్దింటి' మృతి తీరని లోటు

ఆత్రేయపురం: మండలంలోని వెలిచేరు గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, సీనియర్ పార్టీ నాయకుడు పెద్దింటి వేణుగోపాల్ తండ్రి పెద్దింటి వరప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని హుటాహుటిన వరప్రసాద్ స్వగృహానికి తరలివచ్చి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

బాలికలు విద్యను ఆయుధంగా చేసుకోవాలి

కొత్తపేట/రావులపాలెం: బాలికలు విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత భవిష్యత్ పొందడం ద్వారా అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక డిగ్రీ కళాశాలలో బాలికలకు లింగ వివక్షతపై అవగాహన సదస్సు, ఫిలిం షో నిర్వహించారు. విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మహిళా సాధికార విభాగం కన్వీనర్ సీహెచ్ నాగరాణి అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అమ్మాయిలు అన్నిరంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.రమాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ జి.సోనీ ఆధ్వర్యంలో మహిళ విద్యపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎ.ఉమాకాంతం, కె.రామలక్ష్ములు పాల్గొన్నారు.



పి.గన్నవరంలో అక్విడెక్టు పార్కులో జగన్ బర్త్ డే కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు



కత్తిమండలో రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు



రాజోలులో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుక నిర్వహిస్తున్న కార్యకర్తలు



ముక్తేశ్వరం సెంటర్‌లో సీఎం జగన్ జన్మదిన కేకు కట్ చేస్తున్న పార్టీ నాయకులు



రామేశ్వరంలో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

పరిపాలనా దక్షుడు సీఎం జగన్

- ఎమ్మెల్యేలు జగ్గిరెడ్డి, రాపాక, కొండేటి
- వాడవాడలా సీఎం జగన్ పుట్టినరోజు

మలికిపురం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనా దక్షుడని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు. మలికిపురం మండలంలో సీఎం జగన్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. మలికిపురం మండలంలోని లక్కవరం నుంచి మలికిపురం వరకూ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిక కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు పంచారు. అనంతరం కత్తిమండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ అడబాల వీరబ్రహ్మాజీ, పార్టీ నాయకులు కేఎస్ఎన్ రాజు, పాటి శివకుమార్, ఎమ్మెల్యే తనయుడు రాపాక వెంకట్రామ్, ఎంపీపీ వీరా మల్లిబాబు, మండల వైస్ ఎంపీపీ రుద్రరాజు చిన్నరాజా తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం జగన్‌ను అందరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక అక్విడెక్టు పార్కులో సీఎం జగన్ బర్త్‌డే వేడుకలను నిర్వహించారు. జగన్ బర్త్ డే కేకు కట్ చేసి, కార్యకర్తలకు పంచారు. పార్టీ రాష్ట్ర నాయకులు అడ్డగళ్ల వెంకటసాయిరామ్, దొమ్మేటి వెంకట శివరామన్, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు తోలేటి బంగారునాయుడు, సొసైటీ చైర్మన్లు మెల్లం మహాలక్ష్మి ప్రసాద్, యన్నాబత్తుల ఆనంద్, మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



రావులపాలెంలో సీఎం జగన్ జన్మదిన కేకును కట్ చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం: సీఎం జగన్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, నాలుగు మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు అందరితో కలిసి రావులపాలెం మల్లిడి కనికిరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రజాజీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, ప్రజాక్షేత్రంలో అంకితభావంతో నడుస్తూ.. విజేతగా నిలిచి.. అనితరసాధ్యమైన ప్రజాసంక్షేమ పాలనను అందిస్తున్న సీఎం జగన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల పాస్టర్లకు సంప్రదాయ క్రిస్మస్ కేకులు అందచేసి, క్రిస్మస్ బహుమతిగా ఫ్రెజర్ కుక్కర్లను అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో జగ్గిరెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ నాలుగు మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ సంఘాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాలకు సంబంధించి లేఅవుట్ డిజైన్ సంఘాల ప్రెసిడెంట్‌లకు అందజేశారు. కార్యక్రమాల్లో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, జెడ్పీటీసీలు కుడుపూడి శ్రీనివాసరావు, గూడపాటి రమాదేవి, ఎంపీపీ మార్గన గంగాధరరావు, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి పాల్గొన్నారు.

మామిడికుదురు: సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి పంచారు. మండల జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు, ఎంపీటీసీ జాలెం అనూష, పార్టీ నేతలు తేతల మోహన్‌రెడ్డి, సజ్జాద్ హుస్సేన్, ముకరం హుస్సేన్, తులా గోపాలకృష్ణ పాల్గొన్నారు.

అంబాజీపేట: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలోనే జన హృదయాలను గెలిచిన నాయకుడిగా సీఎం జగన్ చరిత్రలో మిగిలిపోతారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట మార్కెట్ యార్డు ఆవరణలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజుల ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టిన రోజును నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ కో ఆర్డినేటర్ పేరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్ పాల్గొన్నారు.

రాజోలు: రాష్ట్రంలో సుస్థిర పాలన సీఎం జగన్ ద్వారానే సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. గురువారం రాజోలులోని మార్కెట్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం జగన్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలతలు కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచారు. మండల ప్రధాన కార్యదర్శి మట్టా ఏడుకొండలు, గ్రామశాఖ అధ్యక్షుడు కొప్పాడి దుర్గారావు, నాయకులు దార్ల పెదబాబు పాల్గొన్నారు.

అయినవిల్లి: సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డే మళ్లీ కావాలని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్ అన్నారు. ముక్తేశ్వరం సెంటర్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జన్మదిన కేకు కట్ వేడుకలు జరిపారు. అలాగే శానపల్లిలంక, కె.జగన్నాథపురం, ఎస్.మూలపాలెం తదితర గ్రామాల్లో సీఎం జగన్ జన్మదిన వేడుకలను జరిపారు. జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, అయినవిల్లి విఘ్నేశ్వరస్వామివారి ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు, వార లక్ష్మీనరసింహరామ్, అడపా కల్యాణ్, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

ఆలమూరు: సీఎం జగన్ పుట్టినరోజును మండలంలోని వివిధ గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా జరుపుకొన్నాయి. మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా కేక్‌ను కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, ఎంపీడీఓ కె.జాన్ లింకన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ యనమదల నాగేశ్వరరావు కేక్ కట్ చేసి పంచారు.

సఖినేటిపల్లి: రామేశ్వరంలో గురువారం సీఎం జగన్ పుట్టినరోజును వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. సీఎం జగన్ జన్మదిన కేక్‌ను నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ కట్ చేశారు. సీఎం జగన్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో 99.5 శాతం హామీలు నెరవేర్చారని శివకుమార్ అన్నారు. సర్పంచ్ కట్టా ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, బళ్ల లక్ష్మణ్, పార్టీ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను రూపుమాపాలి



మామిడికుదురులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ లక్ష్మీనారాయణ



కొత్తపేటలో చెకుముకి విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓలు హరిప్రసాద్, లీలావతి

కొత్తపేట: సమాజంలో మూఢనమ్మకాలను రూపుమాపాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ఎంఈఓ మట్టపర్తి హరిప్రసాద్ సూచించారు. జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) కొత్తపేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం మండల స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు మండలంలో 12 ప్రభుత్వ, 6 ప్రైవేట్ పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. వచ్చే నెల 7న జరిగే జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షకు మండలం నుంచి అవిడి చప్పిడివారిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల, కొత్తపేట భాష్యం పాఠశాల ఎంపికయ్యాయి. బహుమతుల ప్రదానంలో ఎంఈవోలు మాట్లాడుతూ సైన్స్ ఆవిష్కరణలతో మానవ మనుగడ ముడిపడి ఉందన్నారు. అనంతరం విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

మామిడికుదురు: జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు మామిడికుదురు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ పరీక్షల్లో విజేతలకు బహుమతులు అందించారు. మండల పరిధిలో 8,9,10 తరగతులు చదువుతున్న 15 బృందాలకు చెందిన 45 విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన రెండు టీమ్‌లు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపికయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్ నిరంజని, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి బాలం పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: యూటీఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి పరీక్షలో పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. గురువారం స్థానిక కో-ఆపరేటివ్ స్కూల్‌లో మండల స్థాయి పోటీ పరీక్ష నిర్వహించారు. ఎంఈఓ ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు మూఢ నమ్మకాలను అరికట్టేందుకు జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయమన్నారు. జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాస్, కె.రాజబాబు, బాబు, యెరుబండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంబాజీపేట: విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభా పాటవాలను చెకుముకి ప్రతిభా పోటీల ద్వారా బయటపడతాయని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కన్వీనర్ ఉప్పుగంటి భాస్కరరావు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం కడలి సాయిరాం అధ్యక్షతన మండల స్థాయి చెకుముకి టాలెంట్ క్విజ్ పోటీలు జరిగాయి. మండలంలోని తొండవరం, ఇసుకపూడి, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, అంబాజీపేట హైస్కూళ్లకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఆలమూరు: స్థానిక బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో గురువారం చెకుముకి టెస్టు పోటీలు జరిగాయి. మండల జనవిజ్ఞానిక ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. మండలశాఖ జేవీవీ అధ్యక్షుడు వైవీవీ రమణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం కె.సుబ్బారావు, మండల యూటీఎఫ్ అధ్యక్షుడు అద్దరి శ్రీనివాసరావు, జేవీవీ నిర్వాహకులు గుంటూరి చలపతి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.

పలు గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్



మొగలికుదురులో పార్టీ పతకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



చెముడులంకలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

మామిడికుదురు: రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను ప్రజలు మళ్లీ మళ్లీ కోరుకుంటున్నారని మండల జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు పేర్కొన్నారు. మొగలికుదురులో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వాసు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వ హయాంలోను జరగనంతగా అభివృద్ధి జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రతి ఒక్కరికి జగన్ ఆదర్శంగా నిలిచారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జగన్‌కు అండగా నిలవాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ కడి అరుణకుమారి, ఎంపీటీసీ కొప్పిశెట్టి దుర్గాపార్వతి, వైఎస్సార్ సీపీ నేతలు తేతల మోహనరెడ్డి, యూవీవీ సత్యనారాయణ, కడి శ్రీను, కొప్పిశెట్టి హేమ, తాడి శేఖర్, కొల్లాబత్తుల మధువాసన్, సిర్రా వెంకటేశ్వరరావు, బళ్ల సత్యనారాయణ, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం ఎంపీడీఓ నాతిబుజ్జి, ఈఓపీఆర్డీ డి.శ్రీనివాసరావు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌ల కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో వివరించారు. ఇప్పటి వరకు ఆత్రేయపురంలో రూ.33 కోట్ల 29 లక్షల 32 వేలు సంక్షేమ పథకాలకు అందించినట్లు తెలిపారు. రూ.37 కోట్ల 64 లక్షలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం ద్వారా అందించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చెముడులంకలో..

ఆలమూరు: సీఎం వైఎస్ జగన్ మళ్లీ రావాలని వైఎస్సార్ పీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చెముడులంక గ్రామ సచివాలయం-1లో సర్పంచ్, ఉప సర్పంచ్ దొండపాటి చంటి ఆధ్వర్యంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గృహసారథులు తదితరులు గ్రామ వలంటీర్లతో కలసి గ్రామంలో పర్యటించారు. గత నాలుగేన్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. పార్టీ నాయకులు అడబాల వీర్రాజు, అడబాల శ్రీనివాసు, బులిరెడ్డి, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్, ఈఓపీఆర్డీ రాజ్‌కుమార్, గ్రామ కార్యదర్శి యు.రేణుక, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల వికాసం జగనన్నతోనే సాధ్యం



రావులపాలెంలో విద్యార్థులకు ట్యాబులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం: పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ముందంజలో ఉండాలనే దృఢ సంకల్పంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురవారం స్థానిక మల్లిడి కనికిరెడ్డి కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ ట్యాబ్‌ల్లో బైజూస్ అందించే కంటెంట్ ఉచితంగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని మొత్తం 2,289 మంది విద్యార్థులకు రూ.7 కోట్ల 32 లక్షల 48 వేలు విలువైన ట్యాబ్‌లు అందజేశామన్నారు. కార్యక్రమాల్లో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, జెడ్పీటీసీలు కుడుపూడి శ్రీనివాసరావు, గూడపాటి రమాదేవి, ఎంపీపీ మార్గన గంగాధరరావు, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం



నగరంలో ట్యాబులు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే చిట్టిబాబు

మామిడికుదురు: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన ట్యాబులను గురువారం ఎమ్మెల్యే చిట్టిబాబు నగరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు అందజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల ఆధునీకరణ, ఇంగ్లిషు మీడియం ఏర్పాటు, ఉచితంగా ట్యాబుల పంపిణీ, అమ్మ ఒడి ద్వారా ఆర్థిక సహాయం తదితర కార్యక్రమాల ద్వారా విద్యా రంగానికి భారీగా నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికిన జగన్‌కు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జాలెం రమణకుమారి, ఎంఈఓలు లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు, ఉప సర్పంచ్ అన్వర్‌తాహిర్ హుస్సేన్, వైఎస్సార్ సీపీ నేతలు తేతల మోహన్‌రెడ్డి, తులా గోపాలకృష్ణ, బళ్ల కీర్తిరైనా పాల్గొన్నారు.

'అడబాల' స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న వేణుగోపాల్

మలికిపురం: గ్రామీణ ప్రాంతంలో క్రీడల ప్రోత్సాహానికి కృషి చేస్తున్న మండలంలోని తూర్పుపాలెం గ్రామానికి చెందిన అడబాల స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ మేరకు డిసెంబర్ 17, 2023న ఢిల్లీలో జరిగిన ఐకాన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2023ను అడబాల స్పోర్ట్స్ ఫౌండేషన్ తరఫున సెక్రటరీ అడబాల వేణుగోపాల్ అందుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడల ప్రోత్సహిస్తున్న అడబాల వేణుగోపాల్‌ను మాజీ కేంద్ర మంత్రి ఎస్.కృష్ణ కుమార్, ఐఏఎస్, సుప్రీంకోర్ట్ జడ్జి కురియన్ జోసెఫ్ చేతుల మీదుగా వేణుగోపాల్ ఈ అవార్డు అందుకున్నారు. అడబాల స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు అవార్డు రావడంపై గ్రామానికి చెందిన ఫౌండేషన్ అధ్యక్షుడు అడబాల వీర బ్రహ్మాజీరావు గురువారం హర్షం వ్యక్తం చేశారు.

జోసెఫ్ ప్రకాష్‌కు ఎమినెంట్ క్రిస్టియన్ అవార్డు



సీఎం జగన్ చేతుల మీదుగా ఎమినెంట్ క్రిస్టియన్ అవార్డు అందుకున్న జోసెఫ్ ప్రకాష్

అంబాజీపేట: తొండవరం శివారు వెన్నపువారిపేట, జై భీమ్‌కాలనీకి చెందిన, ప్రొఫెసర్ డాక్టర్ జోసెఫ్ ప్రకాష్ మోసిగంటి ఆంధ్ర రాష్ట్ర ఎమినెంట్ క్రిస్టియన్ అవార్డును అందుకున్నారు. ఈ నెల 20న అమరావతిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవులలో ప్రతిభావంతులకు అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోసెఫ్ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులలో ప్రతిభావంతులకు ఇచ్చే ఆంధ్ర రాష్ట్ర ఎమినెంట్ క్రిస్టియన్ అవార్డుని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నానన్నారు. అవార్డుతో పాటు రూ.20 వేల చెక్, సర్టిఫికెట్, శాలువాతో సన్మానించారన్నారు.

ఉపాధి హామీలో అంతర పంట సాగుకు అవకాశం

మామిడికుదురు: ఉపాధి హామీ పథకం ద్వారా కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగుకు అనుమతి లభించిందని ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో గురువారం ఉపాధి మేట్ల శిక్షణలో ఆయన మాట్లాడారు. మొబైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా కూలీలు ప్రతిరోజు అటెండెన్స్ వేయాలన్నారు. ఉద్యానశాఖ ద్వారా ఉచితంగా రైతులకు జామ, బత్తాయి, మునగ, సపోటా, శీతాఫలం అంతర పంటలుగా సాగు చేసుకునే అవకాశం ఉందన్నారు. మొక్కలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, వాటిని ఉపాధి హామీ పథకంలోనే నాటుకునే అవకాశం కల్పించిందన్నారు. 30 సెంట్ల నుంచి అయిదు ఎకరాల వరకు ఉన్న రైతులు దీనికి అర్హులని ఏపీఓ ఆర్.రమేష్‌బాబు చెప్పారు. సమావేశంలో జేఈ పి.వెంకటేశ్వరరావు, టీఏ ఎస్.ప్రశాంతి, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మామిడికుదురు: పాశర్లపూడిలో జాతీయ రహదారుల విభాగం అభివృద్ధి పనులు నిర్వహిస్తున్న కారణంగా నగరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని మూడు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అమలాపురం ఈఈ ఎం.రవికుమార్ గురువారం తెలిపారు. పాశర్లపూడి, బి.దొడ్డవరం, పెదపట్నంలంక గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని రవికుమార్ కోరారు.

పి.గన్నవరం: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా నాగుల్లంక ఫీడర్ పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ ఆనందరాజు తెలిపారు. పెదకందాలపాలెం, నాగుల్లంక, వాడ్రేవుపల్లి, చాకలిపాలెం, మానేపల్లి, పశ్చిమగోదావరి జిల్లా పుచ్చల్లంక, రాయిలంక, కనకాయలంక గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు వివరించారు.

రావులపాలెం: విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈఈ ఎం.రవికుమార్ గురువారం తెలిపారు. వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

ఆలమూరు: మండలంలోని చొప్పెల్ల, ఆలమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా పినపళ్ల, పెదపళ్ల, సర్పిపూడి, నవాబుపేట, గుమ్మిలేరు, మోదుకూరు, పెనికేరు, కలవచర్ల, ఆలమూరు గ్రామాలకు సంబంధించి ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించాలని అధికారులు కోరారు.